# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 49 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 1 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి




# మిస్ వరల్డ్ 2025గా మిస్ థాయిలాండ్ ఓపల్ సుచాత

### అందాల కిరీటం దక్కించుకున్న థాయీ యువతి

హైదరాబాద్, మే 31 (ప్రభాత ఉదయం): 72వ మిస్ వరల్డ్ పోటీల్లో థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాత విజేతగా నిలిచింది. మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని కైవసం చేసుకుంది. 107 దేశాలకు చెందిన అందాల భామలతో పోటీ- పడి సుచాత విజేతగా నిలిచింది. మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలిచిన మొదటి థాయ్‌లాండ్ దేశస్తురాలు సుచాత కావటం విశేషం. సుచాత 2003, సెప్టెంబర్ 20వ తేదీన థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో జన్మించింది. కజోన్‌కిట్సకా స్కూల్లో ప్రైమరీ, సెకండరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసింది. ప్రస్తుతం పాలిటిక్స్, ఇంటర్ నేషనల్ రిలేషన్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ చేస్తోంది. 2021 నుంచి అందాల పోటీల్లో పాల్గొంటోంది. గతంలో మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ 2024 విజేతగా నిలిచింది. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మిస్ వరల్డ్ 2025 పోటీలు అట్టహాసంగా జరిగాయి. అంతకుముందు ఈ పోటీల్లో టాప్-8 నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్ అయ్యారు. టాప్ 8మందిలో మార్టినిక్, బ్రెజిల్, ఇథియోపియా, నమీబియా, పోలెండ్, ఉక్రెయిన్, ఫిలిప్పీన్స్, థాయిలాండ్ నిలిచాయి. ఖండాల వారీగా టాప్ ఇద్దరి నుంచి ఒక్కరిని షార్ట్ లిస్ట్ చేశారు. నువ్వు మిస్ వరల్డ్ అయితే ఏం చేస్తావు అని అడిగిన ప్రశ్నకు 45 సెకన్లలో మెరుగైన సమాధానం ఇచ్చిన వారికి నిర్వాహకులు అవకాశం ఇస్తున్నారు. కంటెస్టెంట్‌ల సమాధానాలకు జడ్జిలు మార్కులు వేస్తున్నారు.



## కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

### భాజపా భారాస ఎప్పటికీ కలవనే కలవవు

### సైన్యం ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీస్తున్న రేవంత్ వ్యాఖ్యలు

### మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

కరీంనగర్ మే 31 (ప్రభాత ఉదయం): భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా-భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్-భారాస మాత్రమే కలిసి పని చేశాయన్నారు. ఈ వ్యవహారంతో ప్రజలకు కూడా ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. ఈ అంశంపైచర్చించడం కూడా సరికాదన్నారు. కవిత లెటర్ పై చర్చ కాంగ్రెస్ డ్రామా, బీఅర్ఎస్, బిజేపి పార్టీలో కలవదు. కవిత అరెస్టుని అపడానికి బిజేపితో కలవాలని చూసినప్పుడే దగ్గరికి రానివ్వలేదు. కాంగ్రెస్ డైరెక్షన్ లో జరిగినదే కవిత

..మిగతా 2లో

# గోశాలల ఏర్పాటుకు కమిటీ



### పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి

### కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి

### తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన

### అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్, మే 31 (ప్రభాత ఉదయం): రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ- పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సీఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సీఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు- చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు- చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు- చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు

..మిగతా 2లో



### కేసీఆర్‌కు నోటీసులపై జూన్ 4న

## రాష్ట్రవ్యాప్త నిరసనలు

### కేసీఆర్‌కు జాగృతి, బీఆర్ఎస్‌రెండు కళ్ళు

### తెలంగాణ జాతిపితను అవమానించడం తగదు

### జాగృతి సంస్థ నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, మే 31 (ప్రభాత ఉదయం): కేసీఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు. కేసీఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై జూన్ 4న పెద్ద ఎత్తున ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తామని ప్రకటించారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడిరదన్నారు. తెలంగాణ తెచ్చినందుకా లేక తెలంగాణ కోసం పనిచేసినందుకా కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కేసీఆర్‌పై ఈగవాలినా

..మిగతా 2లో

### ఆపరేషన్ సిందూర్‌ను

## ఎప్పుడూ తప్పుపట్టలేదు



### సకాలంలో ఫైటర్ విమానాలు అందించాలి

### రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, మే 31 (ప్రభాత ఉదయం): చైనా, పాకిస్థాన్‌తో ముప్పు నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామని కొనియాడారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు. శనివారం ఢల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయా అనే ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని

..మిగతా 2లో

### కాంగ్రెస్ వ్యాఖ్యలకు


## హరీష్ రావు కౌంటర్

### ఈటలతో భేటీ కాంగ్రెస్ వ్యాఖ్యలు

హైదరాబాద్, మే 31 (ప్రభాత ఉదయం): తెలుగు నేల రాజకీయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న బీఆర్ఎస్ కీలక నేత, తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు ప్రత్యర్థుల ఆరోపణలను పెద్దగా పట్టించుకోరు. సదరు ఆరోపణలు ఒకింత ఘాటుగా ఉన్నా కూడా నేరుగా మీడియా

..మిగతా 2లో






### దేశవ్యాప్తంగా మొత్తం

## 2,700 కోవిడ్ కేసులు

### ఏడు మరణాలు నమోదు

న్యూఢిల్లీ, మే 31 (ప్రభాత ఉదయం): దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడిరచింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది. ప్రధానంగా మూడు రాష్టాల్లోన్రే ఎక్కువ కేసులు బయటపడుతున్నాయి. కేరళ, మహారాష్ట్ర, ఢల్లీలో కరోనా తీవ్రత అధికంగా ఉందని చెప్పింది. కేరళలో 1,147 పాజిటీ-వ్ కేసులు నమోదు కాగా మహారాష్ట్రలో 424, ఢల్లీలా 294 కేసులు బయటపడ్డాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. మళ్లీ కరోనా విపత్తు వస్తే..ఎదుర్కొనేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్ చెప్పారు.

# కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

మొదటి పేజీ తరువాయి...

లేఖ. బీఆర్ఎస్ అవినీతి పార్టీ. కుటుంబ పార్టీ మేము దగ్గరికి రానివ్వము. కాంగ్రెస్, బిఆర్ఎస్ అడ్డుకున్నా బిజేపి ప్రస్థానం అగదు. అందరికి అధికారం ఇచ్చాం. బిజేపికి అవకాశం ఇద్దాం, అధికారం ఇద్దామన్న ఆలోచనలో తెలంగాణ సమాజం ఉంది.కల్వకుంట్ల ఆర్ట్ ప్రోడక్షన్ లో తెలంగాణ చార్ పత్తా సినిమా నడుస్తుంది. కవిత, కేటీఆర్, సంతోష్ , హరిష్ రావులు చార్ పత్తా అయితే కెసిఆర్ జోకర్ అని ఎద్దేవా చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుందని బండి సంజయ్ అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు భారత సైనికులని కించపరిచే విధంగా ఉంది. అర్మీ ఛీఫ్ మీద మీకు విశ్వాసం లేదా అని ప్రశ్నించారు. పహల్గాం సంఘటన జరిగిన పదిహేను రోజులలోనే ఉగ్రవాదులని చంపాం. ఉగ్రవాదం అంతమయ్యే వరకు యుద్ధం కొనసాగుతుంది. అపరేషన్ సింధూర్ కొనసాగుతుంది. పీవోకే ని కాంగ్రెస్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోళ్ళ కోసం కేంద్రం నిధులు ఇచ్చింది. అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు ఇచ్చింది. వరి, ఇతర పంటలకి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ వంద రోజులలో అరు గ్యారంటీలని అటకెక్కించింది. అరు గ్యారంటీలు అడిగినప్పుడల్లా టాపిక్ డైవర్ట్ చేస్తుందని మండిపడ్డారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది. పద్దెనిమిది నెలల నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం, ఫార్ములా కేసు, డ్రగ్స్ ల కేసులు పత్తా లేకుండా పోయాయి. మూటలు తీసుకెళ్ళి ఢల్లీకి కప్పం కడుతున్నారని తెలిపారు.రాజన్న కోడెల మరణాల విషయంపై మాట్లాడుతూ కోడెలని రక్షించాల్సిన బాధ్యత రాజన్న దేవస్థానందే. కోడెలని రక్షించడానికి సరైన ప్రణాళికలు రూపోందించాలి. కోడెలు ఉంచే గదుల సంఖ్యలని పెంచాలని సూచించారు..వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడతాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరించాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు.





## గోశాలల ఏర్పాటుకు కమిటీ

మొదటి పేజీ తరువాయి...

చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుపోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

### ఆపరేషన్ సిందూర్‌ను
## ఎప్పుడూ తప్పుపట్టలేదు

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. ఆపరేషన్‌లో రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సీడీఎస్ అనిల్ చౌహన్ మాత్రం స్పష్టం చేశారని తెలిపారు. భారత ప్రభుత్వం ఇకనైనా దీన్ని నిరాకరించడం మానుకోవాలని.. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. కాల్పుల విరమణ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫైటర్ విమానాలు, ఆయుధాలను అందించడంలో ఆలస్యం అవుతుందని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బూమ్‌బర్గ్ ఛానెల్‌లో భారత సీడీఎస్ ఈ విషయాన్ని వెల్లడిరచారని గుర్తుచేశారు. 42 ఫైటర్ విమానాలు మంజూరైతే, మన వద్ద కేవలం 31 యుద్ధ విమానాలు మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు. తేలికపాటి యుద్ధ విమానాలను సప్లై చేయడంలో హెచ్ఏఎల్ ఆలస్యం చేస్తోందని. అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని అన్నా రు. ఆపరేషన్, ఆర్ అండ్‌డీ విభాగాల్లోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని.. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. వాయుసేనకు ఫైటర్ జెట్స్, ఆయుధాలు సరైన సమయానికి అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రఫేల్ విమానాలు కూలాయని రాహుల్ చెబితే దేశ వ్యతిరేకులు అన్నారు. రఫేల్ విమానాలు కూలాయని సీడీఎస్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సీడీఎస్ వ్యాఖ్యలపై ఏం చెప్తారు.. ఆయన్ని దేశ వ్యతిరేకి అంటారా? పాకిస్థాన్ ఫైటర్ జెట్స్ ఎన్ని కూలాయో కూడా స్పష్టం చేయాలి. సరిపడా యుద్ధ విమానాలు లేవు .. ఇది దేశానికి మంచిది కాదు. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ రాజకీయం చేయడం లేదు. యుద్ధ విషయాలు ప్రపంచానికి బహిరంగంగానే చెప్పాలి. విజయాలతో పాటు లోటుపాట్లను కూడా ప్రజలకు చెప్పాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

### కేసీఆర్‌కు నోటీసులపై జూన్ 4న
## రాష్ట్రవ్యాప్త నిరసనలు

మొదటి పేజీ తరువాయి...

సహించబోమని హెచ్చరించారు. జాగృతి సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయిందని, ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చామని, ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తామని అన్నారు. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి. జై తెలంగాణ' అనాలని డిమాండ్ చేశారు.

జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదన్నారు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తాం. గోదావరి-కావేరీ లింకేజీతో నదీ జలాలు తెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయి. బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు. నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. ఇచ్చంపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పింది. జూన్ 2న నదీ జలాలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి బ్యానర్ పెట్టారు. కొత్త కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా ఫులే, సావిత్రిబాయి ఫులే విగ్రహాలతో పాటు- అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు- చేశారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నాడు అమర వీరులకు రేవంత్ నివాళులర్పించాలి. నివాళులర్పించని వారికి కుర్చీలో కూర్చునే అర్హత లేదు. ఉద్యమకారులపైకి గన్ తీసుకెళ్లిన వాళ్లు. ప్రస్తుతం రాష్ట్రానికి సీఎం అయ్యారు. తెలంగాణ పథకాలకు తెలంగాణ వారి పేర్లే పెట్టాలి. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి.రాజీవ్ యువవికాసం అని కాదు. వేరే రాష్ట్రం తెలంగాణ నీళ్లు తీసుకెళ్తుంటే మాట్లాడలేని పరిస్థితి రేవంత్‌ది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై రేవంత్ ఎందుకు మాట్లాడటం లేదు. గోదావరి నీళ్లు శాశ్వతంగా దూరం కాబోతున్నాయి. ఏపీ ప్రయోజనాల కోసమే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పిడికిలి బిగిస్తేనే తెలంగాణ వచ్చింది. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ జూన్ 4న ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా చేపడుతున్నాం. గోదావరి జలాల్లో వాటా కాపాడకపోతే.. తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని అన్నారు. కేంద్రం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని, లేకుంటే రైలురోకో లాంటి కార్యక్రమాకలు వెనకాడమని అన్నారు.

## కాళేశ్వరంపై 2న పవర్ పాయింట్ ప్రజెంటేషన్

హైదరాబాద్, మే 31 (ప్రభాత ఉదయం): కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో జూన్ 2న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడంతో ఈ అంశంపై ప్రజలకు వివరణ ఇవ్వాలని నిర్ణయించింది.



## అఖిల్ వివాహానికి... రేవంత్‌ను ఆహ్వానించిన నాగార్జున

హైదరాబాద్ మే 31 (ప్రభాత ఉదయం): జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సినీ నటుడు నాగార్జున దంపతులు కలిశారు. తమ కుమారుడు అఖిల్ వివాహ వేడుకకు రావాలని ఆహ్వానాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ వారిని అభినందించారు. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తరవాత నటుడు నాగార్జున సీఎం రేవంత్‌ను కలవడం ఇదే మొదటిసారి.

### కాంగ్రెస్ వ్యాఖ్యలకు
## హరీష్ రావు కౌంటర్

మొదటి పేజీ తరువాయి...

ముందుకు వచ్చి వాటిని ఖండించడం, తన వ్యక్తిత్వం ఏమిటో చెబుతూ సాగడం ఆయన తీరు. దాదాపుగా ఏ నేత గురించిన వ్యక్తిగత విమర్శల జోలికి హరీశ్ రావు వెళ్లరనే చెప్పాలి. అలాంటి హరీశ్ ఇప్పుడు బాగా హర్ట్ అయిపోయారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలతో ఆయన నిజంగానే హర్ట్ అయ్యారని చెప్పాలి. కాళేశ్వరం కమిషన్ ముందు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో పాటు హరీశ్ రావు, నాడు కేసీఆర్ కేబినెట్ మంత్రిగా పనిచేసిన బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ లు త్వరలోనే విచారణకు హాజరు కానున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ ఆదేశాల మేరకు హరీశ్ రావు ఇటీవల షామీర్ పేటలోని ఓ ఫాం హౌస్ లో ఈటెలతో రహస్యంగా భేటీ అయ్యారని మహేశ్ గౌడ్ ఆరోపించిన సంగత, తెలిసిం దే. కాళేశ్వరం కమిషన్ విచారణ సందర్భంగా ఏం చెప్పాలి? ఏం చెప్పకూడదు అన్న విషయాలపై వారిద్దరూ మాట్లాడుకున్నారని విచారణలో అందరం ఒకే తరహా సమాధానాలు ఇద్దామని వారు తీర్మానించారని కూడా ఆయన ఆరోపించారు. శుక్రవారం మహేశ్ చేసిన ఈ ఆరోపణలు కలకలమే రేపాయి. మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణలపై శనివారం ఉదయమే సోషల్ మీడియా వేదికగా స్పందించిన హరీశ్ రావు.పీసీసీ చీఫ్ హోదాలో ఉండి మహేశ్ చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తనను సూటిగా ఎదుర్కొనే ధైర్యం లేక దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గు చేటని కూడా హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. విలువలకు తిలోదకాలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి బాటలోనూ మహేశ్ కూడా సాగుతున్నారని ఆరోపించారు. బట్ట కాల్చి మీద వేసినంత మాత్రాన అబద్ధాలు నిజం అయిపోవని తేల్చిచెప్పారు. పెళ్లిలోనో, చావులోనే కలిసిన సందర్భాలే తప్ప మహేశ్ ఆరోపిస్తున్నట్లుగా ఇతర పార్టీ నాయకులను గానీ, బీఆర్ఎస్ నుంచి వెళ్లిన నేతలను గానీ వ్యక్తిగతంలో కలిసింది లేదని ఆయన స్పష్టం చేశారు. అంతటితో ఆగని హరీశ్ రావు విలువలతో కూడిన రాజకీయాలే తాను చేస్తానని పేర్కొన్నారు. మహేశ్ గౌడ్ మాదిరిగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడనని కూడా ఆయన ఒకింత ఘాటు వ్యాఖ్యలే చేశారు. ఇప్పటికైనా ఇలంటి ఆరోపణలు మానుకుని స్థాయికి తగ్గట్టు వ్యవహరించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా దృష్టి పెట్టాలని మహేశ్ కు ఆయన సూచించారు. హరీశ్ రావు ట్వీట్ చూస్తే%ాా% మహేశ్ గౌడ్ చేసిన ఆరోపణలతో ఆయన బాగానే హర్ట్ అయ్యారని చెప్పక తప్పదు.

## ఆ వడ్ల లారీ ఎటు పోయింది?

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 30 (ప్రభాత ఉదయం) కర్ణాటక నుంచి అక్రమంగా గద్వాలలోని ఓ రైస్ మిల్లుకు తరలిస్తున్న వరి ధాన్యం సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నట్లు సమాచారం. రెండు రోజుల క్రితం కర్ణాటక రాష్ట్రానికి చెందిన వరిధాన్యం లోడ్ ను గట్టు మండలంలో ఓ వడ్ల కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేసినట్లు గద్వాలలోని ఓ రైస్ మిల్లుకు తరలించారు. ఈ క్రమంలో సివిల్ సప్లయ్ అధికారుకులు తనిఖీలు చేయగా వరిధాన్యం కర్ణాటకకు చెందినది గుర్తించారు. పట్టుబడిన లారీని సివిల్ సప్లయ్ అధికారులు ఎక్కడకు తరలించారు? సీజ్ చేశారా లేక పట్టుకుని వదిలేశారా ? వివరణ కోరేందుకు అధికారులకు పోన్ చేస్తే ఒకరు కూడా లిఫ్ట్ చేయకపోవడం కొసమెరుపు.

## అవతరణ దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల జిల్లా ప్రతినిధి, మే30(ప్రభాత ఉదయం) జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ లో శనివారం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో ఉదయం 10:00 గంటలకు నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పట్టణ కేంద్రంలోని స్మృతి వనం, పాత బస్టాండ్ వద్ద గల తెలంగాణ పోరాట యోధుల విగ్రహాల వద్ద, సభాస్థలి వేదికలను పూలతో అందంగా అలంకరించాలని, సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లతో పాటు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.బాల భవన్, పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ కు సూచించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాసరావు, ఏ ఓ భూపాల్ రెడ్డి, డి.ఎస్.పి మొగులయ్య, తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చిచ్చు పెట్టింది బీజేపీ అగ్ర నాయకత్వం కాదా?

### బిఆర్ఎస్, బిజెపి ఇవాళ గొడవ, రేపు కలయిక! ఇదే కదా ఊసరవెల్లి రాజకీయాలు

### బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు రాష్ట్రంలో కాంగ్రెస్ కు వస్తున్న ఆదరణను డైవర్ట్ చేయాలని కొత్త నాటకాలు :

### టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం




కూకట్‌పల్లి,మే 31 (ప్రభాత ఉదయం) బిఆర్ఎస్, బిజెపి ఇవాళ గొడవ, రేపు కలయిక! ఇదే కదా ఊసరవెల్లి రాజకీయాలు అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం మాట్లాడుతూ... బీజేపీ, బిఆర్ఎస్ ఒక్కటే అని మేము మొదటి నుంచి చెబుతున్నామని, కవిత మాటలతో ఆ విషయం ఋజువు అయిందని, బిఆర్ఎస్, బీజేపీలో విలీనం చేయాలని చూస్తున్నారు అని కవిత ఇప్పుడు అంటుంది, ఆల్రెడీ కేసీఆర్ బిఆర్ఎస్ ను ఎప్పుడో బీజేపీ లో కలిపిండు, మేము 2023 లోనే బీజేపీ, బిఆర్ఎస్ లు ఒక్కటే అని అప్పుడు పీసీసి అధ్యక్షుడు, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారని అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ బలపడుతుందో ఆనాడు కేసీఆర్ జాతీయ పార్టీ అని కేసీఆర్ కొత్త డ్రామా లేపిండు అని అన్నారు. బిఆర్ఎస్ తో లోపాయికారి ఒప్పందం తోనే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ వల్లే బీజేపీ 8 ఎంపీ సీట్లు గెలిచిందని అన్నారు. 10 ఏళ్లు బీఆర్ఎస్ పార్టీ మోసం చేసి, అన్ని వర్గాలను మోసం చేస్తూ దారుణమైన పరిపాలన చేశారు అని, ప్రజల సమస్యలపై ఒకటి కూడా మాట లేదు, కానీ అధికారం కోసం మాత్రం ప్లాన్లు ఫుల్లు చేస్తారన్నారు. ఒక్కో ఎన్నిక వచ్చినప్పుడు ఒకరిని తిడితే, ఎన్నికల తర్వాత మళ్ళీ చేతులు కలుపుతారు అని అన్నారు. కల్వకుంట్ల పార్టీ మునిగి పోయే నావ కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకొని ఎవరు మునిగి పోలేదు దానికి ఉదాహరణ మీ నాయన కేసీఆర్ కాంగ్రెస్ ను నమ్ముకొని మీ నాయన కేసీఆర్ ఎదిగిండు, దేశ ప్రజాస్వామ్యం ఉన్నంత వరకు కాంగ్రెస్ బ్రతికే ఉంటుంది అని అన్నారు. బీజేపీ నేతలు ఎలా అమ్ముడు పోయారో రాజాసింగ్ చెప్పారని, ఆయన ఆరోపణలపై కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటలకు సమాధానం చెప్పే దమ్ముందా అని అన్నారు. బీఆర్ఎస్ మూడు ముక్కలాటలో సూత్రదారులు, పాత్రధారులు బీజేపీ పార్టీ నే అని అన్నారు. ఈ దేశంలో ఏ ప్రాంతీయ పార్టీనైనా మీతో స్నేహం చేసిన పాపానికి తిమింగలం లెక్క మింగేస్తారు అది మీకున్న నైజం అని అన్నారు. ఆ ప్రాంతీయ పార్టీలకు జీవ సత్వాలు లేకుండా నాశనం చేసే పార్టీ బీజేపీ అని అన్నారు. ఆ కుటుంబం మధ్య చిచ్చు పెట్టింది బీజేపీ నాయకులు కాదా? బండి సంజయ్ రేవంత్ రెడ్డి దేశ ద్రోహి అంటుండు, సీజ్ ఫైర్ ఎందుకు అమలు చేశారు. దేశ ప్రజలకు తెలియ జేయండి అనడం దేశ ద్రోహమా? బండి సంజయ్, కిషన్ రెడ్డి తమ ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం దౌర్భాగ్యం. ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన సాగిస్తుండు 17నెలల కాలంలో చెప్పినవి, చెప్పనవి అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నం అని అన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత బండి సంజయ్, కిషన్ రెడ్డి లకు లేదన్నారు. ట్రంప్ ప్రలోభాలకు ప్రధాని మోదీ లొంగిపోయారని, దేశ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన వాళ్ళు రాహుల్ గాంధీ పై విమర్శలు చేస్తున్నారని, యుద్ధ టైంలో కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇచ్చిందని, సైనికులకు రాహుల్ గాంధీ అండగా నిలిచారని అన్నారు. ట్రంప్ కి తలొగ్గి యుద్ధం ఎందుకు ఆపారని దేశ ప్రజలు ప్రశిస్తున్నారని, మోదీ, కేంద్ర మంత్రులు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



## తిరుమల వెంకన్న స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,మే 31( ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలసి శనివారం తిరుమల తిరుపతిలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించగా, అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని శ్రీవారిని కోరినట్లు ప్రకాష్ గౌడ్ తెలిపారు.నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని స్వామివారు ప్రసాదించాలని కోరుకున్నానని ఆయన వివరించారు.

## బీటీ ప్యాచ్ వర్క్ పనులు

బుద్వేల్, మే 31(ప్రభాత ఉదయం) : అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 122 వద్ద, అత్తాపూర్ బస్తీలో పాడైన బీటీ రోడ్డు కు అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్యాచ్ వర్క్ పనులు చేపట్టారు. రోడ్లు పాడై ఉండటంతో అధికారులతో మాట్లాడి బీటీ ప్యాచ్ వర్క్ పనులు జరిగేటట్లు చూశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.మహేశ్, సులిగె మహేందర్, ఎస్.రవీందర్ కుమార్, పి.క్రిష్ణమూర్తి, వర్క్ ఇన్స్ పెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.


అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 122 వద్ద రోడ్డు ప్యాచ్ వర్క్ చేపిస్తున్న కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్ రెడ్డి

# బక్రీద్ పండుగ సందర్భంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి



బక్రీద్ పండుగ ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్, తదితరులు

బుద్వేల్, మే 31(ప్రభాత ఉదయం) :ఈ నెల 6, 7వ తేదీలలో జరుగనున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని ముస్లీం మైనారిటీ ప్రజలు నివసించే బస్తీలలో పారిశుధ్య నిర్వాహణ పనులు సక్రమంగా చేపట్టడానికి అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది కృషి చేయాలని శాసనమండలి సభ్యులు మీర్జ రహ్మత్ బేగ్ అన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో బక్రీద్ పం డుగను పురస్కరించుకుని తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్, అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు, డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. బస్తీలలో బక్రీద్ సందర్భంగా వ్యర్థాలు వేయడానికి కవర్లను పంపిణీ చేయడం జరుగుతుందని, వాటిని తీసుకుని అందులోనే జుతు వ్యర్థాలను వేయాలన్నారు. ప్రతి రోజు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి ఏ రోజు వ్యర్థాలు ఆ రోజు తొలగిం చడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం అధికారులు తగిన ఏర్పాటు చేయాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు

## బక్రీద్ పండుగకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలి

### ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్

### శాంతియుతంగా పండుగను జరుపుకోవాలి: ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు

రాజేంద్రనగర్,మే31(ప్రభాత ఉదయం) బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్ కోరారు.ఈ మేరకు పండుగ నేపథ్యంలో శనివారం పలు ప్రభుత్వ శాఖలు,పోలీస్ శాఖ,మతపెద్దలతో బక్రీద్ పండుగ పారిశుధ్య కార్యకలాపాలపై సంసిద్ధతపై లైన్ విభాగాలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ అధ్యక్షత వహించి..బక్రీద్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్ మాట్లాడుతూ...జంతువుల అక్రమ రవాణాను అరికట్టడానికి భద్రతా కారణాల దృష్ట్యా తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు.మసీదుల వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టాలని,చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వేస్టేజ్ కవర్లను పంపిణీ చేయాలన్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దని, సమయానికి నీరు వచ్చేలా చూడాలన్నారు.ఎలాంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకోవాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని,పూర్తి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పండగ సామరస్యంగా జరుపుకోవాలన్నారు.బక్రీద్ పండగ నేపథ్యంలో ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.ఈద్గాల వద్ద మౌలిక వసతులు కల్పించి నమాజ్ వేళల్లో విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మసీదుల వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టాలని,చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వేస్టేజ్ కవర్లను పంపిణీ చేయాలన్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దని, సమయానికి నీరు వచ్చేలా చూడాలన్నారు.ఎలాంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకోవాలన్నారు.అనంతరం రాజేంద్రనగర్ అదనపు డిసిపి కె.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... బక్రీద్ పండుగ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని,పూర్తి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పండగ సామరస్యంగా జరుపుకోవాలన్నారు.ఈ సమావేశంలో అత్తాపూర్ సబ్ ఇన్స్పెక్టర్లు,ఏఎంఓహెచ్,వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్,ఎస్ఎస్,ఎస్ఎఫ్ఏ,లు, జవాన్లు, ఎంఐఎం పార్టీ నాయకులు,కాంగ్రెస్ స్థానిక నాయకులు నవాజుద్దీన్, ఆరిఫ్,ఇస్మాయిల్, నయీమ్,ధనంజయ్,తదితరులు పాల్గొన్నారు.


కె సీతాలక్ష్మిని సన్మానిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సీ హెచ్ విద్యా సాగర్

## సీనియర్ అసిస్టెంట్ కె. సీతాలక్ష్మీ ఉద్యోగ విరమణ

బుద్వేల్, మే 31(ప్రభాత ఉదయం) :ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కె. సీతాలక్ష్మీ శనివారం ఉద్యోగ విరమణ పొందారు. రాజేంద్రనగర్ లోని వర్శిటీ పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమ ంలో సీతాలక్ష్మీని వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జీఈ సీహెచ్ విద్యాసాగర్ ఘనంగా సన్మానించారు. ఆమె చేసిన సేవలను ఉద్యోగులు ఈ సందర్భంగా కొనియాడారు. తన 28 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో అంకిత భావంతో విశ్వవిద్యాలయంలో సేవలు అందించారన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ మాట్లాడుతూ, నిబద్ధతగా కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, సీతా లక్ష్మీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్న ప్రాంతాలు



రాజేంద్రనగర్, మే 31(ప్రభాత ఉదయం) కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో ఆదివారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. కాటేదాన్ విద్యుత్ ఫీడర్-2 పరిధి పరిధిలో ఆదివారం ఉదయం10:30 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు విశ్వకర్మ ఇంజనీరింగ్ వర్క్ షాప్ ప్రాంతం, బ్యాటరీ కంపెనీ, బసప్ప హోటల్ వీధి, హనుమాన్ టెంపుల్ ప్రాంతం, మినర్ హోటల్ ప్రాంతం, స్వప్న థియేటర్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**గగన్ పహాడ్ లో...**

గగన్ పహాడ్ విద్యుత్తు సెక్షన్ పరిధిలో ఆదివారం విజయ్ ఆనంద్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కాటేదాన్ పరిసరామికవాడ కొంత ప్రాంతం, సర్వీసింగ్ గల్లి ప్రాంతంలలో ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు, అక్షయ్ ఫుడ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3:00 గంటల నుండి 3:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. విద్యుత్ వినియోగ ధరలు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.



## కేంద్రమంత్రి సోమన్నకు స్వాగతం పలికిన భాజపా నాయకులు

రాజేంద్రనగర్,మే31(ప్రభాత ఉదయం) కేంద్ర రైల్వే,జలశక్తి సహాయ మంత్రి సోమన్న శుక్రవారం హైదరాబాద్ లో జరిగిన ఓకార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కేంద్ర మంత్రికి మాజీ ఎంపీ.బీబీపాటిల్,రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి సాబాద విజయకుమార్,రఘుగౌడ్,లు శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.


అత్తాపూర్ భరత్ నగర్ వద్ద గల శ్మశాన వాటిక స్థలానికి వెళ్ళే రహదారి అపరిశుభ్రంగా ఉండటాన్ని చూపుతున్న బీ ఆర్ ఎస్ నాయకులు పుప్పాల లక్ష్మణ్, తదితరులు

## అత్తాపూర్ స్మశానవాటిక రహదారిని శుభ్రం చేయాలి

బుద్వేల్, మే 31(ప్రభాత ఉదయం): అత్తాపూర్ భరత్నగర్ ను ఆనుకుని ఉన్న స్మశానవాటిక కు వెళ్లే రహదారితో పాటు స్మశానవాటిక ప్రాంతాలు చెత్తతో నిండి ఉన్నాయని, రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు ఆ రోడ్డును శుభ్రం చేయించాలని బీఆర్ఎస్ నాయకులు పు ప్పాల లక్ష్మణ్ కోరారు. శనివారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలసి అత్తాపూర్ స్మశాన వాటికను పరిశీలించారు. అధ్వాన్నంగా ఉన్న రహదారులను చూపుతు అధికారులు ఈ రహదారుల గురించి పట్టించుకోవాలన్నారు. ప్రతి రోజు శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక



# విత్తనపత్తి రైతులపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలి


**విత్తనపత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచి,ఫెయిల్ అయిన విత్తనాలను రీ శాంపిల్ పెట్టాలి**
**నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మోకాళ్ళపై నిరసన చేపట్టిన రైతులు...**
**విత్తన పత్తి రైతులకు న్యాయం చేయాలి...**
**NHPS జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్...**

గద్వాల జిల్లా ప్రతినిధి, మే30 (ప్రభాత ఉదయం)జిల్లాలో విత్తన పత్తి రైతులపై సీడ్ ఆర్గనైజర్లు చేస్తున్న దోపిడీని అరికట్టాలని, విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచి ఫెయిల్ అయిన విత్తనాలను రీ శాంపిల్ పెట్టాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. సీడ్‌రైతులకు న్యాయం చేయాలంటూ శనివారం జిల్లా కలెక్టరేట్ ముందు రైతులు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి మోకాల నిరసన చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కు సమర్పించారు. జిల్లాలో సీడ్ జరుగుతున్న మోసాలపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ...జిల్లాలో అత్యధికంగా సాగు చేస్తున్న సీడ్ పత్తి రైతులు సీడ్ కంపెనీలు మరియు ఆర్గనైజర్ల ద్వారా అనేక రకాలుగా మోసపోతున్నారని, విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచకుండా రైతులను నిండా ముంచుతున్నారని, ఆర్గనైజర్ల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కంపెనీలు ఇచ్చే వాస్తవ ప్రయోజనాలను రైతులకు అందించకుండా మధ్యవర్తులుగా ఉన్న ఆర్గనైజర్లు దోపిడీ చేయడమే కాక, రైతులకు అడ్వాన్సు పరంగా ఇచ్చే పెట్టుబడిని బాకీల ప్రకారం లెక్క కట్టి వడ్డీలు వసూలు చేయడంతో పాటు రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నారని తెలిపారు. విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచడంలో, కంపెనీ మరియు ఆర్గనైజర్ల ద్వారా జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. సకాలంలో రైతులకు మార్కెట్ రేట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి ఇంకా న్యాయం జరకకపోతే త్వరలో న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న ఆర్గనైజర్ల దోపిడీని అరికట్టే విధంగా కలెక్టర్ గారు చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరగా దానికి సానుకూలంగా స్పందించి, సమావేశం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి,వెంకట్రాములు,జమ్మన్న, గద్వాల,గట్టు,ధరూర్, మల్దకల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బలరాం నాయుడు, నెట్టెంపాడు గోవిందు, విష్ణు, అలంపూరు నియోజకవర్గ కన్వీనర్ నాగేష్ యాదవ్,వీరేష్, వీరితో పాటు ఆయా మండలాల ఉపాధ్యక్షులు నజుముల్లా,ప్రేమ్ రాజ్, దయాకర్,ఆంజనేయులు మునెప్ప, మండల కార్యదర్శులు కృష్ణ,రాము, నాయకులు చిన్న రాముడు,ఆశన్న జమ్మన్న, కార్తీక్ నాగరాజు మరియు ఆయా గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సినీరంగంలో చెన్నూరు యువ వికాసం

**పాటలు, లఘు చిత్రాలతో ఆకట్టుకుంటున్న వికాస్ రెడ్డి**
**ఇటీవలే ఉత్తమ దర్శకుడుగా పలు అవార్డులు**
**త్వరలో 'యే పేగు బంధమో' పాటతో ప్రేక్షకుల ముందుకు**





CERTIFICATE SR. NO. : EBOR-IN-874524 REGISTRATION NO. : MP-04-0002760
EXCELLENCE™ BOOK OF RECORDS
An Exclusive Global Honour
Certificate Of Appreciation
This Certificate of Appreciation by Excellence Book of Records : Recognizing
Vikas reddy Mallela
For His Outstanding Achievements And Remarkable Contributions. A Symbol Of His Exceptional Talent, Dedication, And Unwavering Commitment To Excellence.
Best Director & Best Emotional & Dusera Festival Songs Of The Year
Certificate No : EBR-IN-745791
ISSUANCE DATE : 22 NOV 2023
Chairman SociallyPoint India
Executive Director SociallyPoint India

చెన్నూర్, మే 31. (ప్రభాత ఉదయం) : వెండితెరపై దర్శకుడిగా ఓ వెలుగు వెలగాలన్నదే అతని కల. ఆ కల సాకారం కోసం ఒక్కచాన్సు ఒక్కచాన్సు అంటూ నిర్మాతల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా చేసుకోవద్దనే ఉద్దేశ్యంతో తనలో ఉన్న ప్రతిభను చాటి చెప్పడానికి చేసిన ఓ చిన్ని ప్రయత్నం ఎక్షిలెన్స్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కేలా చేసుకున్నారు మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణానికి చెందిన వికాస్ రెడ్డి మల్లెల, చిన్నతనంలోనే పాఠశాలల్లో వికాస్ రెడ్డి వేసిన చిన్న చిన్న నాటకాలు అతనిని సినీరంగంపై ఆసక్తిని పెంచాయి. పట్టణానికి చెందిన కరాటే మాస్టారు మధునయ్య, పిఈటీ కారెంగుల రామయ్య, చెన్నూరి శ్రీనివాస్, మల్లెల దామోదర్ రెడ్డి, నిర్మాత మహేందర్ రెడ్డి వంటి ప్రముఖులు అతనిలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించగా, తల్లిదండ్రులు మల్లెల రవీందర్ రెడ్డి, వసుమతిల సహకారంతో సినీరంగం వైపు అడుగులు వేశాడు. తొలి ప్రయత్నంలోనే 'పోరు తెలంగాణ' చిత్రంలో నటించిన అనంతరం ప్రముఖ దర్శకులు అనిల్ కిన్నెర, అనిల్ ఆరుద్య వంటి వారి వద్ద అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేశాడు. వెండితెరపై సినిమా తీయడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ, అవన్ ఫ్లిక్స్ సంస్థలో ప్రముఖ సినీనటి సుధతో రాతిగుండె నీది ఈశ్వరా, చెన్నూరు టాకీస్ సంస్థతో కలిసి తారలే తరంగమాడే వంటి పాటలు చిత్రీకరించి యూట్యూబులో ప్రసారం చేయగా ప్రేక్షకుల నుండి విశేష స్పందన లభించింది. అట్టి పాటలకు గానూ ఎక్షిలెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కడంతో పాటు రాతిగుండె నీది ఈశ్వరా పాటకి గానూ బెస్ట్ ఆల్బమ్ సాంగ్ కేటగిరిలో ఐఎఫ్టెచ్ నేషనల్ అవార్డుతో పాటు వికాస్ రెడ్డికి ఉత్తమ దర్శకుడిగా అవార్డులు తెచ్చిపెట్టాయి. ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ, నటి ఆషు రెడ్డిలతో ఓ షో సైతం రూపొందించగా ప్రస్తుతం పలు ఫ్లాట్‌ఫర్మ్ లలో ట్రేండింగ్ అవుతూ దర్శకుడిగా వికాస్ రెడ్డికి మంచి క్రియేటివ్ దర్శకుడిగా గుర్తింపు తీసుకువచ్చింది. మారుమూల ప్రాంతాల్లో ఉన్న తనలాంటి నైపుణ్యం కలిగిన కళాకారుల ప్రతిభను సమాజానికి పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో చెన్నూరు పట్టణానికి చెందిన చెన్నూరి శ్రీనివాస్ ప్రొద్భలంతో చెన్నూరు టాకీస్ అనే సంస్థ స్థాపించి ఓటీటీ వేదికగా పలు లఘు చిత్రాలు రూపొందిస్తూ, సినీరంగంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నాడు వికాస్ రెడ్డి.

### మరో పాటకు శ్రీకారం

తనను తాను పరీక్షించుకోవడానికి యే పేగు బంధమో అనే పాటను ట్రూత్ ట్రస్ట్ చారిటేబుల్ ప్రెజెంట్స్ అనే సంస్థతో రూపొందిస్తున్నారు. ఈ పాటకు మ్యూజిక్ డైరెక్టర్ గా అభిషేక్ రూఫస్, సినిమాటోగ్రఫీ అరుణ్ కొలనూరి, పెంకె అభిషేక్ నిర్మాతగా వ్యవహరిస్తుండగా ప్రముఖ సినీనటి సుధ ప్రధాన పాత్ర పోసిస్తున్నారు. ఇటీవలే కేంద్రమంత్రి రాం మోహన్ నాయుడు, వైజాగ్ సీపీ శంకాబ్రాట బాగ్జీలతో ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. పాట చిత్రీకరణలో దాదాపు వంద మంది అనాధ పిల్లలను పరిచయం చేస్తూ, వారి ఆవేదనను కళ్ళకు కట్టినట్లుగా చూపించబోతున్నామని, చిత్రీకరణ పూర్తవగానే మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా పాటను విడుదల చేస్తామని దర్శకుడు వికాస్ రెడ్డి పేర్కొంటూ పాట అంచనాలను పెంచుతున్నారు.

### దర్శకుడు త్రివిక్రమ్ వంటి వారే నాకు ఆదర్శం: వికాస్ రెడ్డి మల్లెల, యువ దర్శకుడు

సినీరంగంలో రాణించాలనేదే నా జీవిత లక్ష్యం. మనలో ఉన్న ప్రతిభ ఆధారంగానే అవకాశాలు వస్తాయి అనేదే నా నమ్మకం, సినీరంగంలో అవకాశాల కోసం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నేడు వెండితెరపై ఓ వెలుగు వెలుగుతున్న దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ వంటి వారే నాకు ఆదర్శం. చెన్నూరి శ్రీనివాస్, శ్రీవాణిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెన్నూరు టాకీస్ సంస్థలో రూపొందించిన ఉత్కంఠ అనే లఘు చిత్రం, తారలే తరంగమాడే, అవన్ ఫ్లిక్స్ సంస్థ ద్వారా రూపొందించిన స్వీయ దర్శకత్వం వహించి నటించిన రాతిగుండె నీది ఈశ్వరా వంటి పాటలు మంచి గుర్తింపు తీసుకువచ్చాయి. ప్రస్తుతం రాం గోపాల్ వర్మ తో మంచి తత్సంబంధాలతో పాటు ఆయన ఆదరణ ఉంది. పెద్ద సినిమాను రూపొందించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అతి కొద్ది రోజుల్లోనే వికాస్ స్టూడియోస్ అనే సంస్థ స్థాపించి, కొత్త వాళ్ళను తెలుగు సినిమా ఇండస్ట్రీకి పరిచయం చేస్తూ ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తా, అని తెలియజేసారు.

## సుపరిపాలనకు ప్రతిరూపం

# మరాఠా రాణి అహల్యబాయి హొల్కర్

**అహల్య బాయి 300వ జయంతి ఉత్సవాలకు కార్యాచరణ సిద్ధం**
**నేడు నర్సాపూర్ చౌరస్తా బాబు జగ్జీవన్ రాం విగ్రహం నుండి శోభాయాత్ర**
**కార్యకర్తలు పిలుపునిచ్చిన మాధవరం కాంతారావు**



కూకట్‌పల్లి,మే 31 (ప్రభాత ఉదయం) సుపరిపాలనకు ప్రతిరూపంగా మరాఠా రాణి అహల్యాబాయి హొల్కర్ నిలిచిందని భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు అన్నారు. ధర్మ పరిరక్షణకు, సుపరిపాలనకు, మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనమైన మరాఠా మాల్వా సామ్రాజ్యపు హొల్కరు వంశ మహారాణి, రాజమాత, పుణ్యశ్లోక అహల్యాబాయి హొల్కర్ 300వ (త్రిశత) జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జూన్ నేడు ఉదయం పది గంటలకు, బాలానగర్-నర్సాపూర్ చౌరస్తా, బాబు జగ్జీవన్ రాం విగ్రహం నుండి రాజు కాలనీ, అంబేద్కర్ విగ్రహం, వరకు శోభాయాత్ర ర్యాలీ చేపడుతున్నట్లు కాంతారావు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు యన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్, మాధవి, జయశ్రీ, మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ యస్.మల్లారెడ్డి పాల్గొంటారని, ఎన్నో హిందూ దేవాలయాలను, దర్మశాలలను నిర్మించి సనాతన హిందూ ధర్మ పరిరక్షణ చేసిన వీరవనిత అహల్యాబాయి హొల్కర్ చరిత్రను నేటితరానికి తెలియజేస్తూ కొనసాగే శోభాయాత్రలో ప్రతిఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కాంతారావు పిలుపునిచ్చారు.

## వికసిత కృషి సంకల్ప అభియాన్‌పై

# రైతులకు విస్తృత అవగాహన





చేవెళ్ల, మే 30(ప్రభాత ఉదయం) కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) రంగారెడ్డి జిల్లా , కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం "వికసిత కృషి సంకల్ప అభియాన్" పై విస్తృత అవగాహన కార్యక్రమం రైతు వేదికలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పమీనా, చన్వెల్లి, కనకమామిడి, చిల్కూర్, అజీజ్ నగర్, ఎన్ కె పల్లి, చండిప్ప, పర్వేద మరియు ఎల్వర్తి గ్రామాల నుండి రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ప్రధానంగా రైతులలో అభివృద్ధి చెందిన వ్యవసాయ సాంకేతికతల , స్థిరమైన వ్యవసాయ విధానాల స్వీకరణపై అవగాహన కల్పించడం ద్వారా దిగుబడిని ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా నిర్వహించబడింది. రైతులకు ఆధునిక వ్యవసాయ పరిణామాలు పరిచయం చేయబడినవి, అందులో అధునాతన పంట విధానాల అమలుతో పాటు అధిక దిగుబడి, అధిక లాభం కలిగించే తోటల సాంకేతికతలు , ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు , ఆటోమేషన్ వంటి ఆధునిక సాంకేతికత ప్రయోగాలు వివరించబడినవి. ఈ సాంకేతికతల సహాయంతో ఖచ్చితమైన వ్యవసాయం, వనరుల సమర్థ వినియోగం, పంట ఆరోగ్యంపై నిఘా, ఆటోమేటెడ్ నీటి పారుదల వ్యవస్థలు , మెరుగైన వ్యవసాయ విధానాల గురించి నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రైతుల పొలాల నుండి మట్టి నమూనాలను శాస్త్రీయంగా సేకరించడం జరిగింది, వాటిని విశ్లేషించి మట్టిలో పోషకాల స్థితిని గుర్తించి, సరైన సమతుల్య ఎరువుల వినియోగం కోసం నిపుణులు సిఫార్సులు చేయనున్నారు, ఇది దీర్ఘకాలిక మట్టి ఆరోగ్యాన్ని మరియు మెరుగైన దిగుబడిని ప్రోత్సహిస్తుంది. అదనంగా, పశువుల ఆరోగ్య నిర్వహణ , పశువులను ప్రభావితం చేసే సాధారణ వ్యాధులు, నిరోధక చర్యలు, అధిక పోషకాహార గల మేత పంటలు మెరుగైన గడ్డి జాతుల గురించి వివరించబడింది. అలాగే ఆర్థిక సహాయం, సబ్సిడీలు , సాంకేతిక మద్దతును పొందడం , వినియోగించడం పై దశలవారీగా సూచనలు ఇవ్వబడ్డాయి. ఈ కార్యక్రమం రైతు, శాస్త్రవేత్తల పరస్పర సంభాషణకు ఒక సమగ్ర వేదికగా నిలిచింది . సామర్థ్య అభివృద్ధికి దోహదపడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతుల సంఖ్య మొత్తం 1241 మందిగా నమోదు చేయబడింది . ఇది ఈ కింది శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల బృందం ఆధ్వర్యంలో నిర్వహించబడింది:డాక్టర్ చంద్రకాంత్ ఎం.హెచ్, డాక్టర్ ప్రియా, డాక్టర్ డి. సుధీర్, డాక్టర్ శ్రీకృష్ణ, డాక్టర్ దిలీప్, డాక్టర్ వీర్ గౌతమ్ చౌహాన్ వ్యవసాయ అధికారులు వెంకటేష్ , శంకర్ లాల్, వ్యవసాయ విస్తరణ అధికారులు గీత, మనీషా, ఉద్యానవన అధికారి శ్రీమతి గీత కృష్ణ వీరందరి నైపుణ్యం, క్షేత్రస్థాయి భాగస్వామ్యం ఈ కార్యక్రమాన్ని మైత్రియుతంగా, ప్రభావవంతంగా మార్చింది.దీని ద్వారా గ్రామీణ వ్యవసాయ పునరుజ్జీవనానికి, రైతుల ఆదాయ వృద్ధి, స్వయం సమృద్ధి కలిగిన, సాంకేతికంగా ముందడుగు వేసే వ్యవసాయ సమాజాన్ని నిర్మించడానికి బలమైన మద్దతు లభించింది.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



కూకట్‌పల్లి,మే 31 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వర్షాకాలంలో జీహెచ్ఎంసీ దోమల నిర్మలకు చర్యలపై ఎంటమాలజీ డిపార్ట్మెటు ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ మొత్తం కాలనీలో బస్తీలలో వర్షపు నీరు ఎక్కడెక్కడ చేరుతుందో అక్కడ రసాయనాలు పిచికారి చేసి దోమలు వృద్ధి కాకుండా చర్యలు తీసుకునే విధంగా శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ సోనీ, ఎస్ఎఫ్ఐ యాదిలాల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ... వర్షాకాలంలో ప్రధానంగా దోమల ద్వారా సంక్రమించే వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఉన్నాయని, మన ఆరోగ్యాన్ని క్షీణింప చేసే దిశగా దోమలు శ్రేయస్సుపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. దోమలు మలేరియా, డెంగ్యూ, ఫ్లూ వైరస్ జ్వరం, చికున్‌గున్యా మరియు జికా వైరస్ వంటి వ్యాధులు సంక్రమిస్తాయని, ఈ వ్యాధులు తీవ్రమైన అనారోగ్య కారణంగా వ్యాధుల పట్ల తప్పనిసరిగా చికిత్స తీసుకోవాలని తెలిపారు. ఆయా దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమల నివారణకు సిబ్బంది బస్తీలు కాలనీలలో ఫాగింగ్ నిర్వహించాలని, నీటితేమ ఉన్న ప్రాంతాల్లోని నాలాలు, చెరువులో ఆయిల్ బాల్స్ వదిలేయాలని తెలిపారు. దోమల నివారణ మందు స్ప్రేయింగ్, గెమాక్సిన్ పౌడర్లు వాడాలన్నారు. సంబంధిత ఆరోగ్య కేంద్రాలలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా జ్వరం అనిపిస్తే వైద్య సిబ్బందికి వెంటనే తెలియజేయాలన్నారు. చిన్నారుల దోమ తెరల వినియోగంపై అవగాహన కల్పించారు. వేసవిలో శరీరంలో నీటి శాతం తగ్గుతుందని, తరచుగా నీరు, ద్రావణాలు తీసుకోవాలని, లేకపోతే శరీర ఉష్ణోగ్రతలు పెరుగుతాయని తెలిపారు. పిల్లల విషయంలో మరింత శ్రద్ధ చూపాలని వివరించారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే చేపట్టి జ్వర లక్షణాలున్న వారిని గుర్తించిన వెంటనే నిర్ధారణ పరీక్షలు జరపాలని ఆదేశించారు. సిబ్బంది సమన్వయంతో దోమల నివారణా చర్యలు చేపట్టి, డ్రైడే పాటించేలా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి సమిష్టి కృషితో వ్యాధులు ప్రబలకుండా నివారించవచ్చన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608